క్లుప్తంగా

జీవనోపాధిపై సమావేశం



అధికారులతో చర్చిస్తున్న ఫారెస్ట్ అధికారులు

దొరవారిసత్రం : నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం లోని పర్యావరణ కేంద్రం వద్ద బుధవారం లాండ్ స్కేప్ లెవల్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వాటర్ షెడ్ అభివృద్ధి జీవ నోపాధి కార్యక్రమాలపై ఫారెస్ట్ రేంజర్ ఏ సౌజన్య మండల స్థాయి అధికారులతో బుధ వారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వార్షిక కార్యాచరణపై చర్చించారు. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచేందుకు మత్స్య వ్యవసాయం రంగం అభివృద్ధి, రైతుల కోసం మట్టిసారాన్ని పెంచేలా శిక్షణ, నూతన వ్యవసాయ సాంకేతికత ప్రణాళికలను ప్రతి పాదించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శైల కుమారి, ఎంపీడీవో గోవర్ధన, డాక్టర్ జశ్వంత్, అధికారులు మురళీరాజయ్య, మునిరాజ, ఉషారాణి, పుష్పరాజ్, జోసెఫ్, ఈడీసీ చైర్మన్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

కోట: మండలంలోని ఊసుగుంటపాళెంలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. దూడల పోషణపై రైతులకు అవగాహన కలిగిం చారు. 46 లేగదూడలను ప్రదర్శనకు ఉంచగా అందులో మూడు లేగదూడలను ఎంపిక చేసి రైతులకు బహుమతిగా అందజేశారు. కార్య క్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ సుబ్రమణ్యం, రాజేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో

రాపూరు: రాపూరులోని మూడు రోడ్ల కూడలిలో బుధవారం ఎంపీడీవో భవాని చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉ న్నాయని, ఈ క్రమంలో వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడ కుండా పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతి జయమ్మ, మండల ప్రజాప రిషత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విపత్తుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

చిల్లకూరు : ప్రకృతి విపత్తులు సంభవించిన ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం కోట మండలం గోవిందపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. తుపాను లు, వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు ప్రజ లు ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర విపత్తు ల నిర్వహణ అథారిటీ అధికారులు వివరిస్తారని వెల్లడించారు. ఇందులో భాగంగా పోలీసు, రెవె న్యూ, ఇతర శాఖల అధికారులు మాక్ ఎక్సెర్ సైజ్ నిర్వహిస్తారని తెలిపారు.

కరుణించమ్మా పోలేరమ్మా

- ఘనంగా ముగిసిన పోలేరమ్మ జాతర
- పోటెత్తిన భక్తులు
- అట్టహాసంగా అమ్మవారి ఊరేగింపు

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతర బుధవారం రాత్రి అమ్మవారి నిమ జ్జనోత్సవంతో ఘనంగా ముగిసింది. పట్టణంలోని శెట్టిపల్లివారి వీధిలో ఉన్న అలంకార గుడి వద్ద వెంక టగిరి రాజాలు అందజేసిన వెండి హస్తాలు, పాదా లు, దాతలు అందించిన వెండి గొడుగులు, నాగపడ గలు కలిగిన వెండికిరీటం, త్రిశూలంతో పోలేరమ్మను విశేషంగా అలంకరించారు. బుధవా రం తెల్లవారుజా మున ప్రత్యేకంగా పూలతో అలంకరించిన సప్పరంపై కొలువుదీర్చి బేరిపేట నుంచి ఊరేగింపుగా పోలేరమ్మ ఆలయ సమీపంలో చలువ పందిరి వద్దకు తీసుకు వచ్చి పీఠంపై ప్రతిష్ఠించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. సాయంత్రం విన్నమాల పెద్దకాపు ఆరవ భూమి శ్రీనివాసులురెడ్డి, ధీరజ్‌రెడ్డి, జాతర నిర్వహ ణ కమిటీ అధ్యక్షుడు నానబాల సుబ్బారావు ఆధ్వ ర్యంలో జాతర జరిపారు. విన్నమాల గ్రామస్తులు పొలికేకలతో పోలేరమ్మ ఆలయం వద్దకు చేరుకుని



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ, పోతురాజు



పోలేరమ్మ దర్శనార్థం బారులు తీరిన భక్తులు

అమ్మణ్ణిని ప్రతిష్ఠించిన చలువ పందిరి ఆలయం వద్ద ప్రదక్షిణ చేశారు. కుంభం పోసి పొలి తిరిగారు. పోలే రమ్మ ప్రతిమను సమీపంలో చావడికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామపెద్దలు, దేవదాయశాఖ అధికారు లు, పోలీసులు అమ్మవారికి పిండి దీపారాధన జరిపి నిమజ్జనానికి తరలించేందుకు సప్పరంపై కొలువుదీ ర్చారు. పోలీసు స్టేషన్, పాత వెల్‌కం సెంటర్, పెద్ద దర్గా మీదుగా పోలేరమ్మ మాను వరకు ఊరేగిం చారు. దేవదాయశాఖ గూడూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు, ఈవో రవికృష్ణ, జాతర నిర్వాహ కులు బీఎల్ శ్రీనివాసులు, గాదిరెడ్డి గోపి, వినుకొండ ధనుంజయ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నాయుడు పేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మీనాక్షి సుందరి, పోలేరమ్మ ఆలయ మాజీ చైర్మన్ గంధవళ్లి సిద్ధయ్య, నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

చలువ పందిరి రెమ్మల కోసం భక్తుల పోటీ

అమ్మవారి ప్రతిమను తరలించిన వెంటనే పందిరి రెమ్మల కోసం భక్తులు పోటీ పడ్డారు. వాటిని ఇళ్లలో ఉంచుకుంటే కీడు జరగదని భక్తుల నమ్మకం.



చలువ పందిరిలో ప్రత్యేక అలంకారణలో కొలువు తీరిన పోలేరమ్మ



పట్టణంలో ఊరేగుతున్న పోలేరమ్మ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



అమ్మ దర్శనం కోసం క్యూలో వెళుతున్న భక్తులు

భక్తులకు మజ్జిగ, శీతల పానీయాలు పంపిణీ

జాతర సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తు లకు పలు ప్రాంతాలలో ఉచితంగా మజ్జిగ, శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఆలయం వద్ద క్యూలైన్ల భక్తులకు మాజీ సీడీసీ చైర్మన్ గూడూరు రఘునాథ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. అదేవి ధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో దాతలు అం బలి, మజ్జిగ పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరకుండా నాయుడుపేట డీఎస్పీ చెం చుబాబు సారథ్యంలో నాయుడుపేట సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి, పలువురు సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

వాకాడు/గూడూరు రూరల్ : వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకున్నట్టు జెడ్పీ సీఈవో విద్యా రమ తెలిపారు. ఆమె బుధవారం వాకాడు, గూడూరు ఎంపీడీవో కార్యాలయాలను తని ఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనం తరం అధికారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచి ప్రత్యేక ప్రణాళికలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం పక్క న ఉన్న డీఎల్‌డీవో కార్యాలయ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసు కురావాలని ఆదేశించారు. అనంతరం అల్లూ రు సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఇన్‌చార్జ్ డీఎల్‌డీ సుస్మితా రెడ్డి, వాకాడు, గూడూరు ఎంపీడీవోలు శ్రీని వాసులు, మధుసూదన్‌రావు, పీఆర్ ఏఈ వెం కటేశ్వర్లు, వాకాడు డిప్యూటీ ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



భవనాన్ని పరిశీలిస్తున్న నెల్లూరు జెడ్పీ సీఈవో విద్యారమ

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

చిట్టమూరు : ప్రకృతి వ్యవసాయం లాభదాయకమ ని, మండల యూనిట్ ఇన్‌చార్జి ధనమ్మ తెలిపారు. యాకసిరి పంచాయతీ కృష్ణమనాయుడు కండ్రిగలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవ గాహన కల్పించారు. ఇప్పటికే గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సత్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం కింద పం డించిన కూరగాయలు, ధాన్యం తినడం వల్ల రోగాలు రావన్నారు. మండలంలోని రైతులు ప్రకృ తి వ్యవసాయంపై మొగ్గు చూపేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.



గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ

చిల్లకూరులో ఆర్‌జేడీ శామ్యూల్

చిల్లకూరు : విద్యాశాఖ కడప ఆర్‌జేడీ శామ్యూల్ బుధవారం చిల్లకూరు ఎమ్మార్సీని సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖాధికారులు నిర్వహించే వెబెక్స్‌లో హాజరుకావాల్సి ఉంది. ఆయన తిరుపతి నుంచి నెల్లూరు వెళుతూ మార్గమధ్యంలో చిల్లకూరు ఎమ్మా ర్సీకి చేరుకుని వెబెక్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా చేపడుతున్న ఉపాధ్యాయుల బదిలీపై రాష్ట్ర ఉన్న తాధికారులు ఇచ్చే మార్గదర్శకాలను ఏ విధంగా అమలు చేయాలనే విషయాలపై చర్చించారు. ఆయన వెంట ఎంఈవో -2 రవూఫ్ ఉన్నారు.

కన్యకా పరమేశ్వరికి 102 కలశాల నీటితో అభిషేకం



కోట: వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఊరేగింపులో ఆర్యవైశ్య సంఘం నాయకులు



గూడూరు రూరల్ : కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

గూడూరు రూరల్ : గూడూరు గాంధీబొమ్మ ప్రాం తంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం సమీపంలోని బావుల నుంచి 102 మంది మహిళలు 102 కలశాల్లో నీటిని తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి అభిషేకం చేశా రు. తదుపరి అమ్మవారిని పట్టణంలో ఊరేగించారు.

ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి

కోట: స్థానిక తూర్పువీధిలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని బుధవారం కోటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారి కలశాలను గ్రామంలో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు విజయభాస్కర్, లక్ష్మినారా యణ, నాగరాజు, ఆనందకుమార్, ప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.

పెంచలకోనలో బ్రహ్మోత్సవ శోభ



విద్యుత్ దీపాల వెలుగులో శ్రీవారి ఆలయం

- నేడు అంకురార్పణ

రాపూరు : పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసిం హస్వామి ఆలయం బ్రహ్మోత్సవ శోభను సంతరిం చుకుంది. గురువారం రాత్రి అంకురార్పణతో ఉత్స వం మొదలుకానుంది. దీంతో గోనుపల్లె గిరిజనవా డలో పండగ వాతావరణం ఏర్పడింది. స్వామివారు చెంచుల అల్లుడు కావడంతో గిరిజనులు తమ ఇంటి శుభకార్యంగా బ్రహ్మోత్సవాలను భావిస్తుంటారు. అక్కడి ఆలయం నుంచే ఉత్సవమూర్తులను ఉద యం 7 గంటలకు పెంచలకోనకు ఊరేగింపుగా తీసుకెళతారు. రాత్రి 8 గంటలకు అంకురార్పణ, 9 గంటలకు సేనాధిపతి ఉత్సవం చేపట్టనున్నారు.

సర్వం సిద్ధం

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అవసరా లకు అనుగుణంగా ప్రసాదాలను తయారు చేయిం చినట్లు వివరించారు. ఆర్టీసీ నెల్లూరు, గూడూరు, రాపూరు, వెంకటగిరి, ఆత్మకూరు, ఉదయగిరి, వాకాడు, కావలి , కడప, మైదుకూరు, రాజంపేట, బద్వేల్ తదితర ప్రాంతాల నుంచి 110 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు.

పట్టు వస్త్రాలు సిద్ధం

బ్రహ్మోత్సవాల్లో లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదే వి, ఆంజనేయస్వామికి సమర్పించే పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. వాటిని అద్దాల మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకులు సీతారామయ్య స్వామి, పెంచలయ్యస్వామి, వర్ధన్‌స్వామి, బాలాజీ స్వామి పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేసిన పట్టువస్త్రాలు





దేవతల కటౌట్లు



ఆలయ ఆవరణలో వేసిన చలువ పందిరి



లడ్డూలను తయారు చేస్తున్న సిబ్బంది

జంగాలపల్లిలో అంధకారం

చిట్టమూరు : మండలంలోని ఉప్పలమర్తి పంచాయతీ ఎం.జంగాలపల్లి వారం రోజు లుగా అంధకారంలో మగ్గుతోంది. దళితవా డలోని సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వారం రోజుల క్రితం కాలిపోయిందని, అప్పటి నుంచి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు వాపోయారు. అసలే ఎండలు ఎక్కువగా ఉండడంతో రాత్రిళ్లు ఉక్కపోతకు అల్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికా రులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగుచే యించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిం చాలని కోరారు. ట్రాన్స్‌కో ఏఈ పోలయ్య మాట్లాడుతూ సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్లు స్టాకు లేవని, రాగానే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామన్నారు.



మరమ్మతులకు గురైన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్

మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

పెళ్లకూరు : రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు బుధవారం పెళ్లకూరు వద్ద స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలి కారు. శ్రీసిటీలో గురువారం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలో ఆయన బుధవారం తిరుపతి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో సత్యవేడు బయలుదేరారు. మార్గమధ్యంలో పెళ్లకూరు వద్ద మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు చైతన్యకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, లోకేష్‌నాయుడు, శేఖర్‌నాయుడు, మురళీనాయుడు, సిద్దులనా యుడు తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



పెళ్లకూరు వద్ద మంత్రి లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

క్రిష్ణ మందిరంలో చోరీకి యత్నం

కోట: మండలంలోని తిన్నెలపూడిలో ఉన్న వేణుగోపాలక్రిష్ణ మందిరంలో మంగ ళవారం రాత్రి దుండగులు చోరీకి యత్నించినట్టు గ్రామస్తులు తెలిపారు. తాళా లు పగులగొట్టి ఆలయంలోకి ప్రవేశించి సీసీ కెమెరాలకు సంబంధించిన బాక్సు లను ధ్వంసం చేశారని తెలిపారు. అనంతరం హుండీని పగలగొట్టే ప్రయత్నం చేయగా ఇంతలో ఒక వృద్ధురాలు గుర్తించి కేకలు వేయడంతో దుండగులు పారి పోయినట్లు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

బైక్ బోల్తాపడి ఒకరికి గాయాలు

కలువాయి (సైదాపురం): మండల కేంద్రమైన కలువాయిలో బుధవారం బైక్ బోల్తాపడడంతో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. కేరళకు చెందిన బెస్టిన్ అనే వ్యక్తి బైక్‌లో కలువాయి వైపు వస్తున్నాడు. కలువాయి సమీపంలో బైక్ అదుపుతప్పి బోల్తాపడింది. గాయపడిన అతన్ని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

15న వెంకటగిరిలో మెగా జాబ్‌మేళా

వెంకటగిరి(సైదాపురం): ఈ నెల 15వ తేదీన విశ్వోదయ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా నైపుణ్యాభివృ ద్ధి అధికారి మాల్యాద్రి తెలిపారు. వారు బుధవారం జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్క రించారు. వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభమ వుతుందని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు సైతం పాల్గొనవచ్చని వెల్లడించారు.

అరాచక పాలనపై ఆగ్రహం



నేతలతో మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి

వాకాడు : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన బుధవారం వాకాడులోని తన నివాసంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన వారిని కేసుల్లో ఇరికిస్తు న్నారని ఆరోపించారు. నిబంధనలు పాటించని అధికారులు తప్పించుకోలేరని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తమకు ఓటు వేయలేదనే అక్కసుతో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి, ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమ ర్శించారు. రైతులకు నిరంతరాయంగా 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అన్నదాతలకు ఇస్తామన్న రూ. 20 వేలను నేటికీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. దామోదర్‌రెడ్డి, హిమకుమార్‌రెడ్డి, మధురెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రవి, శ్రీహరిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోట ఎంపీడీవోగా దిలీప్‌కుమార్



కోట: కోట ఎంపీడీవోగా దిలీప్‌కుమార్ బుధవారం బాధ్య తలు చేపట్టారు. ఆయన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ పదోన్నతిపై కోట కు బది లీపై వచ్చారు. ఆయనను పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

కండలేరులో 44.871 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరులో బుధవారం నాటికి 44.871 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 800, పిన్నేరు కాలువకు 50, లోలెవల్ కాలువకు 60, హైలెవల్ కాలువకు 30, మొదటి బ్రాంచ్ కాలువకు 5 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

కలువాయి(సైదాపురం): కలువాయి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈవో జి శేషగిరిరావు మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు పోరాటాలు చేశారని వివరిం చారు. బ్రిటీషు వారిని ముప్పుతిప్పలు పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.